ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శనివారం | 22 | మార్చి | 2025 | పేజీలు: 6

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



5

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేదలకు వరం

### బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి

**రెంజల్, మార్చి 21(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రంలో గల రైతు వేదికలో శుక్రవారం రోజున బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎన్నడూ ఎరుగని రీతిలో ఇప్పుడున్న ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ముఖ్యంగా ఆడవారికి ఉచిత బస్సు అలాగే ఉచిత కరెంటు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వాని దేనని ధీమా వ్యక్తం చేశారు.



ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, తాహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఆర్ ఐ రవి కుమార్, ఎంపీవో రఫీ మండల నాయకులు జావిదోద్దిన్, నాగభూషన్ రెడ్డి, సాయి రెడ్డి, సురేందర్ గౌడ్, ధనుంజయ్, సాయి బాబా గౌడ్, సాయ గౌడ్, రాజు, రవి, కిరణ్, వెంకట్, అనిల్, శ్రీకాంత్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



### ఆర్టీసీ కార్గో ద్వారా ఇంటి వద్దకే

# 'భద్రాద్రి' తలంబ్రాలు

**నాగిరెడ్డిపేట్, మార్చి21(ప్రజాజ్యోతి):** ఏప్రిల్ 6న భద్రాచలం ఆలయంలో నిర్వహించే సీతారామ కల్యాణానికి సంబంధించిన ముత్యాలతో కూడిన తలంబ్రాలను ఆర్టీసీ కార్గో ద్వారా ఇంటి వద్దకే పంపిణీ చేస్తున్నట్లు గోపాల్ పేట్ కార్గో సెంటర్ నిర్వాహకుడు చందర్ తెలిపారు. ఈ సందర్భంగా సీతారాముల కల్యాణ వేడుకలను నేరుగా వెళ్లలేని వారు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఏప్రిల్ 6వ తేదీలోగా నాగిరెడ్డిపేట్ మండల,పరిసర ప్రాంతాల ప్రజలు తమ పేరు, ఇంటి చిరునామాను తెలియజేసి రూ. 151 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 9705108512 సంప్రదించగలరని ఆయన కోరారు.




### నర్సరీలో మొక్కలను పెంచడం

# బాధ్యతగా వ్యవహరించాలి

### మండల ప్రత్యేక అధికారి అర్డీఓ మన్నే ప్రభాకర్



**ఎల్లారెడ్డి మార్చి -21(ప్రజా జ్యోతి)** నర్సరీలలో నాటిన మొక్కలను పెంచడంలో సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని మండల ప్రత్యేక అధికారి అర్డీఓ మన్నే ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మారెడ్డి

..మిగతా 2లో

### కాలబైరవ స్వామి ఆలయ

# హుండీ లెక్కింపు

**రామారెడ్డి మార్చ్ 21 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి రామారెడ్డి ఉభయ గ్రామాలలో వెలసిన శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానం లో శుక్రవారం ఆలయ ప్రాంగణంలోని హుండీలను లెక్కింపు జరిపారు. 262758/- రూపాయలను లెక్కింపు జరిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ దేవదాయ శాఖ విజయ రామారావు ఆధ్వర్యంలో ఈవో ప్రభు గుప్తా , అసిస్టెంట్ లక్ష్మణ్, సహాయకులు నాగరాజు ,భాను, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## నర్సరీలో మొక్కలను పెంచడం బాధ్యతగా వ్యవహరించాలి

మొదటి పేజీ తరువాయి...

గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సిబ్బంది మొక్కల పెంపకంలో అన్ని జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీలో అన్ని రకాల మొక్కలను నాటాలన్నారు.ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా చూడాలన్నారు.అయన వెంట ఎంపీఓ ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి తదితరులు ఉన్నారు.

## మొదటి రోజున పదవ తరగతి పరీక్షకు ముగ్గురు గైర్హాజరు



**రెంజల్, మార్చి 21(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రంలోని శుక్రవారం రోజున పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమై ముగ్గురు గైర్హాజరు అయినట్లు మండల ఎంఈఓ ఆంజనేయులు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెంజల్ మండల కేంద్రంలో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలను నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు. అదే విధంగా మూడు పరీక్ష కేంద్రాల మొత్తం విద్యార్థులు 446 కు గాను 443 విద్యార్థులు హాజరైనట్లు తెలియజేశారు. మరియు మూడు పరీక్ష కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు.



## మానవ అక్రమ రవాణా నిరోధకపై గ్రామ సంఘం అధ్యక్షులకు, విఓఎలకు శిక్షణ

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 21.** శుక్రవారం కామారెడ్డి మండల సమాఖ్య కార్యాలయ ఆవరణలో మానవ అక్రమ రవాణా నిరోధక పై గ్రామ సంఘం అధ్యక్షులకు మరియు వి ఒ ఎ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందనీ డి పి యం మానవ అభివృద్ధి విభాగం రమేష్ బాబు అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం లో మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలు, పోక్సో చట్టం, బి యన్ యస్ చట్టం, నివారణ చర్యలు చట్టాల పై అవగాహన, సైబర్ ఆధారిత అక్రమ రవాణా లైంగిక అక్రమ రవాణా చట్టాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ శిక్షణ తర్వాత గ్రామాలలోని చిన్న సంఘాల సమావేశం లలో సభ్యులకు వివో ఏలు అవగాహన కల్పించాలని కోరారు. శిక్షణ ను డి పి యం మానవ అభివృద్ధి విభాగం రమేష్ బాబు, టీ ఓ టి లు ఎపియం, సిసి లు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఉమెన్ ట్రాఫిక్ పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పోలీస్ అధికారి రాజేందర్, ఏపీఎం మోహిజ్, సీసీలు విశ్వనాథ్, అంజా గౌడ్, స్వరూప రాణి, సంజీవులు మండల సమాఖ్య సిబ్బంది లావణ్య, లత, సవిత తదితరులు పాల్గొన్నారు.

# బీబీపేటలో తైబజార్ వేలం పాట

### రోజువారి సంత మూడు లక్షల 33 వేలు వారాంతపు సంత రెండు లక్షల 30 వెలు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (బిబిపేట) మార్చి 21.** బిబిపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణంలో రోజువారి సంతా, వారాంతపు సంతలకు గ్రామ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో ఏడుగురు పోటీ పడగా గత సంవత్సరం వేలం పాట పాడిన సంతలను దక్కించుకున్న చాట్ల లింగమే ఈ సంవత్సరం కూడా రోజువారి సంతా, వారాంతపు సంతను దక్కించుకున్నారు. రోజువారి సంతకు వేలం పాటలో.3,33000.00, వారంతపు సంతకు 203000 వేలం పాట పాడి దక్కించుకున్నారు. ఇందులో భాగంగా రోజువారి కూరగాయలు అమ్మేవారు 20 రూపాయలు చెల్లించాలని, మూడు చక్రాల వాహనం 50 రూపాయలు, నాలగు చక్రాల వాహనానికి 80 రూపాయలు, ఆరు చక్రాల వాహనానికి 100 రూపాయలు తీసుకోబడతాయని, రైతుల కోసం సొసైటీ సొసైటీ మసాలా లారీకి తీసుకోకూడదని గ్రామ తీర్మానం చేశారు. వివిధ గ్రామాల నుంచి బిబిపేట పరిధిలోని రైస్ మిల్లులకు వచ్చి బియ్యాన్ని పట్టించకపతారని వారికి తీసుకోవద్దని గ్రామస్తులు నిర్ణయించారు. టై బజార్ కు డబ్బులు చెల్లించేవారు ఎవరైనా రసీదు ఇవ్వనిచో



డబ్బులు ఇవ్వరాదనీ, అలా చేస్తే వేలంపాటను రద్దు చేస్తారని గ్రామ ఈవో రమేష్, గ్రామ పెద్దలు నిర్ణయించారు. వారాంతపు సంతలో, రోజువారి సంతలో, వాహనాల వద్ద డబ్బులు వసూలు చేసి వారికి తై బజార్ చిట్టి ఇవ్వకుంటే డబ్బులు ఇవ్వవద్దని, వాహనదారులను గాని కూరగాయల అమ్మేవారిని కానీ ఎవరినైనా తైబజార్ కట్టవలసిందని ఇబ్బందులకు గురి చేస్తే గ్రామపంచాయతీలో ఫిర్యాదు చేయాలని గ్రామ కార్యదర్శి రమేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుతారి రమేష్, మాజీ సర్పంచ్ లక్ష్మి, ఉప సర్పంచ్ మాజీ సాయి, గ్రామ పెద్దలు భూమా గౌడ్, మాజీ ఎంపిటిసి కొరివి నీరజ నర్సింహులు, బాయికాడి బాలయ్య, మహేష్, రంజిత్ గౌడ్, రాముల గౌడ్, దేవరాజ్, పరకాల రవి, కటికే రాజు, మల్లేశం, దేవుని పల్లె శీను, దుంప నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

### రాజ్యాంగ పరిరక్షణ లక్ష్యంగా

# పాదయాత్రలు నిర్వహించాలి






### మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అప్రజాస్వామిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాజ్యాంగ పరిరక్షణ లక్ష్యంగా పాదయాత్రలు నిర్వహించాలని మాజీ మంత్రి,బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ పిలుపు పిసిసి ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి,బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడారు. జై బాపు జై భీం జై సంవిధన్ అనే కార్యక్రమం అందరి భవిషత్ కొరకు చేపట్టడం జరిగిందన్నారు. దేశ ప్రజలకు సమాన హక్కులు సమన్యాయం కల్పించిన రాజ్యాంగాన్ని కాలరాస్తూ అన్ని రంగాలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి నాయకుల తీరును ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో మండలంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు నిర్వహించే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ తీసుకుందని తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 19వ తేదీన రాష్ట్రస్థాయిలో,ఈరోజు జిల్లా స్థాయిలో 28వ తేదీ వరకు మండల స్థాయిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సన్నాహక సమావేశాలు నిర్వహించి గ్రామ గ్రామాన పాదయాత్రలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తూ ప్రజలకు అన్నిటి పైన ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులను భంగం చేస్తుందని,రాజ్యాంగ సిద్ధాంతాలకు తూట్లు పొడుస్తూ పరిపాలన కొనసాగిస్తుందని దానిని అడ్డుకోవాల్సిన బాధ్యత భారత పౌరులు అందరి పైన ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అప్రజాస్వామిక పనులను ఎండగడుతూ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు అందిస్తున్న పథకాలను ప్రజలకు చేరే వేసే విధంగా పాదయాత్రలు కొనసాగాలని మండల అధ్యక్షులకు కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ నాయకులు తమ సమయాన్ని కేటాయించి ప్రజలకు రాజ్యాంగ విలువలు అందించే విధంగా అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చేరవేసే విధంగా ప్రతి మండలంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్.రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్.మాజీ ఎమ్మెల్యే ఆరికల నర్సారెడ్డి.సిరిసిల్ల గ్రంథాలయ చైర్మన్ సంతోష్.నుడ చైర్మన్ కేశ వేణు.బాల్కొండ ఇంచార్జి సునీల్ రెడ్డి.ఆర్మూర్ ఇంచార్జి వినయ్ రెడ్డి.ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ ఏబీ శ్రీనివాస్.పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి.డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి.మార్క్ ఫెడ్ చైర్మన్ మర గంగారెడ్డి.ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్.మాజీ పీసీసీ కార్యదర్శి రాం భూపాల్,మాజీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపూల్ గౌడ్,రాష్ట్ర ఎన్ ఎస్ యుఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి,జిల్లా ఫిషర్మాన్ అధ్యక్షులు శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు అవెజ్ ఖాన్, ఈసా, సుమన్, సాకినాల శివ కుమార్,పి. గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు,జిల్లా కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీలో ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవం






ప్రజాజ్యోతి,నిజామాబాద్ ప్రతినిధి: జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్ స్ట్ర క్షన్ ఆధ్వర్యంలో ప్రపంచ డౌన్ సింద్రోమ్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జ్ పి పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డౌన్ సింద్రోమ్ పిల్లలు పుట్టడానికి నివారణ చర్యలు లేవని గర్భ విచ్చుత్తి మాత్రమే మార్గమని,డౌన్ సింద్రోమ్ పిల్లలు కలిగిన తల్లిదండ్రులు ప్రేమ అనురాగాలు,ఎక్కువ శ్రద్ధ పిల్లల పట్ల చూపించినట్లయితే ఆ పిల్లల్లో మార్పు వస్తుందని ఆ పిల్లల పట్ల చిన్నచూపు చూడవద్దని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జ పి పద్మావతి ఆమె కోరారు.ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లలు ఉన్నట్లయితే ఇద్దరు పిల్లలకు సమానమైన తెలివితేటలు ఉండవని అట్లాగే డౌన్ సింద్రోమ్ పిల్లలు కొంచెం తెలివి తక్కువగా ఉంటారని వారికి విద్యాబుద్ధులు నేర్పించాలని కోరారు. డౌన్ సింద్రోమ్ పిల్లల అభ్యున్నతికి జ్యోతి,సిద్దయ్యలు స్నేహ సొసైటీని ఏర్పాటు చేసి ఇలాంటి పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అభినందించారు. పిల్లలు వారు వేసిన డ్రాయింగ్స్,పెయింటింగ్స్ చాలా బాగున్నాయని నార్మల్ పిల్లలు కంటే కూడా బాగా వేశారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి మాట్లాడుతూ డౌన్ సింద్రోమ్ పిల్లలు దేవుడిచ్చిన వరమని,తల్లిదండ్రులు భావించినప్పుడు ఆ పిల్లల అభివృద్ధి సక్రమంగా జరుగుతుందని ఇలాంటి పిల్లలను ప్రత్యేక పాఠశాలలో చేర్పించినప్పుడు వారు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారన్నారు. స్నేహ సొసైటీలోని పిల్లలు యోగా ,డాన్స్, డ్రాయింగ్ ఎన్నో రంగాల్లో ముందున్నారని వారికి విద్యాబుద్ధులు అందించిన స్నేహ సొసైటీని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ వైద్యులు డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ స్త్రీ పురుషుల్లో23 జతల క్రోమోజోములు ఉంటాయని 21వ క్రోమోజోములోని ట్రైజోమ్ వల్ల డౌన్ సింద్రోమ్ పిల్లలు పుడతారని ఒక క్రోమోజం అధికంగా ఉండటం వల్ల డౌన్ సింద్రోమ్ పిల్లలు పుడతారన్నారు. డౌన్ సింద్రోం పిల్లల్లో సాధారణంగా మైల్ స్టోన్స్ అన్ని ఆలస్యంగా అభివృద్ధి చెందుతాయని కానీ వారికి సహకారాన్ని అందిస్తే వారు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇన్నమూరి రవితేజ,పిల్లల వైద్య నిపుణులు అవినాష్,పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య,అందుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి,మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి,పిల్లల తల్లిదండ్రులు మానసిక మానసిక వికలాంగ విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు. డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ పోటీల్లో పాల్గొన్న డౌన్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## మానవ అక్రమ రవాణా నిర్మూలనకు అవగాహన సదస్సు





ఎల్లారెడ్డి మార్చి 21 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మానవ అక్రమ రవాణా నిరోధకతపై గ్రామ సంఘం అధ్యక్షులకు, వివోఏలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలు, ఫోక్సు చట్టాలపై అవగాహన, ఆధారిత అక్రమ రవాణా లైంగిక అక్రమ రవాణా చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించారు. గ్రామాలలో చిన్న సంఘాల సమావేశంలో సభ్యులకు ఆవులను కల్పించాలని గ్రామ సంఘం అధ్యక్షురాలని కోరారు. సైబర్ నేరల పట్ల జాగ్రత్త ఉండాలని ఓటిపిలను ఇతరులకు పంపవద్దని చెప్పారు. మనుషులకు అక్రమ రవాణా నేరమని రాజ్యాంగంలోని ఆర్టికల్ 23/1 భారత న్యాయ సంహిత లోని సెక్షన్ 96, సెక్షన్ 140,సెక్షన్ 143, నైతిక అక్రమ రవాణా 1956 లోని సెక్షన్ 4,5,6,7, అదేవిధంగా ఫోక్సో యాక్ట్ 2012 గురించి పూర్తిగా వివరించారు. కార్యక్రమంలో ఏటీఎం ప్రసన్న రాణి, సీసీలు సుజాత, గోపాల్,శీను,రవి, సంధ్య, సావిత్రి, మహేష్ మండలంలోని వివిధ గ్రామాల సంఘాల అధ్యక్షులు వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాల మైక్రో యాక్షన్ ప్లాన్‌పై శిక్షణ

ప్రజాజ్యోతి,నిజామాబాద్ ప్రతినిధి: జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని వ్యాధి నిరోధక టీకాల విభాగం ఆధ్వర్యంలో వ్యాధి నిరోధక టీకాల సూక్ష్మ ప్రణాళికపై శిక్షణ కార్యక్రమాన్ని పి హెచ్ సి లోని రిపోర్టింగ్ అధికారులకు డీఎంహెచ్ వో కార్యాలయంలో రెండు బ్యాచులుగా శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో వ్యాధి నిరోధక టీకాల మైక్రో యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలు తీసుకోవాల్సిన వారి జాబితా(డ్యూ లిస్ట్) ను ముందు రోజే సిద్ధం చేసి లబ్ధిదారులందరికీ సమాచారం అందించాలని తెలియజేశారు. అదేవిధంగా డ్యూ లిస్టు ప్రకారంగా వ్యాక్సిన్ ఇండెంట్ చేసుకోవాలని,పీహెచ్సీకి వచ్చిన వ్యాక్సిన్ ను డ్యూలిస్ట్ ప్రకారంగా వివిధ ఆరోగ్య ఉప కేంద్రాలకు సరఫరా చేయాలన్నారు. ఫార్మసిస్టులు దీనిపై దృష్టి పెట్టి కోల్డ్ చైన్ మెయింటైన్ చేయాలని,ఐ ఎల్ ఆర్ లోని ఐస్ పాక్స్ కండిషనింగ్ లో ఉన్నాయా లేదా చూసుకోవాలని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని స్టేట్ సర్వ లైన్స్ మెడికల్ ఆఫీసర్ (ఎస్ ఎం ఓ) డాక్టర్ అతుల్ నెగి నిర్వహించారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ అశోక్ గారు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాలో వ్యాధి నిరోధక టీకాలలో డ్రాప్ ఔట్లు లేకుండా చూడడం,ప్రతి లబ్ధిదారునికి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడమే కాకుండా, 100శాతం టీకాలను పూర్తి చేస్తామన్నారు.



ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పీహెచ్సీ ల నుండి వచ్చిన పర్యవేక్షణ అధికారులు,డి ఐ ఓ సిబ్బంది పాల్గొన్నారు.

### గుండెపోటుతో అకాల మరణం పొందిన వైద్యునికి నివాళి

వైద్య విధాన పరిషత్ ఆర్మూర్ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ శుక్రవారం గుండెపోటుతో అకాల మరణం చెందిన డాక్టర్ శ్రీకాంత్ మృతికి సంతాప సూచకంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ ఆధ్వర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించి తన ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు.




## పోలీసు సిబ్బంది కుటుంబానికి చెక్కు పంపిణీ చేసిన సీపీ

ప్రజాజ్యోతి, నిజామాబాద్ ప్రతినిధి: రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎ.ఆర్ కానిస్టేబుల్ శంకర్ కుటుంబానికి సీపీ సాయి చైతన్య శుక్రవారం ఆయన కార్యాలయంలో 5 లక్షల చెక్కును అందజేశారు. ఈ నెల 13న పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఎ.ఆర్ కానిస్టేబుల్ గా పని చేస్తున్న పి. శంకర్, సారంగపూర్ వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించారు. గ్రూప్ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్స్ రెన్స్ రూపంలోగల చెక్కు రూ.5,00,000/- ( ఐదు లక్షల రూపాయల ) చెక్కును పోలీస్ కమీషనర్ సాయి చైతన్య మృతుడు శంకర్ సతీమణి విజయకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమం లో నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) జి. బస్వారెడ్డి, అదనపు డి.సి.పి (ఎ.ఆర్) కె. రామచంద్రరావు, ఎ.ఓ అనిసాబేగం, రిజర్వు ఇన్స్పెక్టర్ (వెల్ఫేర్ ) శ్రీనివాస్, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంటు షకిల్ పాషా, డి.పి.ఓ సీనియర్ అసిస్టెంటు పి. రాజేశ్వర్, కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

**నాగిరెడ్డిపేట్,మార్చి21(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలో శుక్రవారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.పరీక్ష రాసేందుకు విద్యార్థులు ఉదయం 8.30 గంటల నుండి పరీక్ష కేంద్రాలకు వచ్చారు. దీంతో విద్యార్థుల్లో ఎలాంటి భయాందోళన లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష కేంద్రాల్లోకి వెళ్లారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.రెండు పరిక్షా కేంద్రాలలో కలిపి మొదటి రోజు 380 మంది విద్యార్థులకు గాను పూర్తిస్థాయిలో విద్యార్థులు హాజరయ్యారని మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి తెలిపారు.







## పలు గ్రామాలలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**ఎల్లారెడ్డి మార్చి 21 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలోని అన్న సాగర్ , రేపల్లెవాడ గ్రామాలలో జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 20 లక్షల సీసీ రోడ్డు పనులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా గ్రామస్తులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సిసి రోడ్డు మంజూరు చేసిందని తెలిపారు. పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారు కాంట్రాక్టులకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికారం ప్రతినిధి నాగం గోపికృష్ణ, రేపల్లెవాడ మాజీ సర్పంచ్ సాయిరాం, మాజీ ఎంపిటిసిలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుల్లో మేటి.. క్రీడల్లో ఘనాపాటి

### గిరిజన గురుకులంలో క్రీడా వికాసం..!

### వాలీబాల్ పోటీల్లో రూ. 30 వేల బహుమతి గెలుచుకున్న ప్రియాంక

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఆ కళాశాల చదువు కోసమే కాదు. అన్నీ రంగాల్లోనూ విద్యార్థుల్ని రాటుదేల్చుతుంది. అన్నింటా అగ్రగామిగా నిలుపుతుంది. చక్కని బోధన.. శిక్షణతో తెలంగాణ యూనివర్శిటీలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అదే నిజామాబాద్ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల. ఇటీవల ద్వారా న్యాక్ ద్వారా బీ ప్లస్ ప్లస్ హెూదా దక్కించుకున్న ఆ కళాశాల ఇప్పుడు క్రీడల్లో సాటిలేని మేటిగా నిలిచింది. తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 19 వాలీబాల్ పోటీల్లో కళాశాలకు చెందిన దేగావత్ ప్రియాంక అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. ఫలితంగా రూ. 30 వేల నగదు బహుమతిని సొంతం చేసుకుంది. గత రెండు రోజులుగా రంగారెడ్డి జిల్లాలోని దేవునిపడకల్ లో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు జరుగుతున్నాయి. నిజామాబాద్ కళాశాలలో బీ బీ ఏ మొదటి సంవత్సరం చదువుతున్న ప్రియాంక ఈ పోటీలకు ఎంపికైంది. టోర్నమెంట్ మొత్తంలో ప్రియాంక అత్యుత్తమంగా కొనసాగింది. రెఫరీలు ఆమెకు ఉత్తమ క్రీడాకారిణిగా గుర్తిస్తూ అండర్ 19 విభాగంలో రూ. 30 వేల నగదును బహుమతిగా ఇచ్చారు.



#### అధ్యాపకుల ప్రోత్సాహంతోనే: ప్రియాంక



"అధ్యాపకుల ప్రోత్సాహంతోనే ఈ ఘనత సాధించగలిగాను. నాకు ఆరవ తరగతి నుండి క్రీడల పట్ల ఆసక్తి ఉంది. వాలీబాల్ పై అమితమైన ప్రేమ నన్ను ఈ స్థాయికి చేర్చింది. ప్రభుత్వం నా ప్రతిభను గుర్తించి ప్రతినెలా రూ. 25 వేల స్టైఫండ్ అందిస్తుంది. మా కళాశాల యాజమాన్యానికి ఈ విజయం అంకితం."

#### అన్ని రంగాల్లో మెరుగుపరుస్తాం: ప్రిన్సిపల్ డాక్టర్ సైదా జైనబ్



"గిరిజన మహిళల సత్వతోముఖాభివృద్ధికి మా కళాశాల ఒక ప్లాట్ ఫామ్. ఇక్కడ విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాల్లో మెలకువలు నేర్పిస్తున్నాం. క్రీడలతో విద్యార్థులు శారీరకంగా, మానసికంగా బలపడుతున్నారు. విద్యాపరంగా అధ్యాపకులు చక్కని సామర్థ్యాలతో ముందుకు సాగడం హర్షనీయం"

#### క్రీడల్లో ముందడుగు: పీడీ అజ్మీరా

"విద్యార్థులను క్రీడల్లో ముందు ఉంచడానికి అహరహం శ్రమిస్తున్నాం. ఉదయం నుంచి వారిని క్రీడల వైపు తీసుకెళ్తున్నాం. ప్రిన్సిపల్ సహకారంతో విద్యార్థులకు మరింత సేవ చేస్తున్నాం"

## ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు



### తొలి రోజు 59 మంది విద్యార్థుల గైర్హాజర్

### ఎస్సెస్సీ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** పదవ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరిగాయి. జిల్లాలో 22,774 మంది విద్యార్థిని,విద్యార్థులకు గాను తొలి రోజున 22,715 మంది పరీక్షకు హాజరయ్యారని 59 మంది గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 141 పరీక్ష కేంద్రాలను విద్యార్థుల కోసం ఏర్పాటు చేశారు. పరీక్షల్లో భాగంగా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించారు.మాస్ కాపీయింగ్ జరగకుండా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు. తొలి రోజునే కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? స్ట్రాంగ్ రూం ల నుండి ఎన్ని గంటలకు ప్రశ్న పత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి.ఆ సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా?తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి అందుబాటులో ఉందా?లేదా?అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపరింటెండెంట్,డిపార్టుమెంటల్ అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా,పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు.

## అర్చరీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కమిటీ చైర్మన్‌గా ఈగ సంజీవరెడ్డి



**ప్రజాజ్యోతినిజామాబాద్ ప్రతినిధి:** అర్చరీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏతిక్స్, డిసిప్లేన్ చైర్మన్ గా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, అర్చరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అయినా ఈగ సంజీవరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈగ సంజీవరెడ్డి ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏతిక్స్, డిసిప్లేన్ చైర్మన్ ఎంపిక పట్ల జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ అంద్యాల లింగయ్యా, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, భూమారెడ్డి,ఉపాధ్యక్షులు భక్త వత్సలాము, ప్రవీణ్ రెడ్డి, గాధరి సంజీవ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు విజయ కాంత్ రావ్, రాజగౌడ్, అబ్దుల్ ఒమార్, మనోజ్ కుమార్, సురేష్, రమేష్, అబ్బన్న, జావీద్,పలు క్రీడా సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## పదవ తరగతి పరీక్షల్లో ఒకరు గైర్హాజర్

**రాజంపేట మార్చి 21 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలో పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండలంలోని జడ్పీహెచ్ఎస్ రాజంపేట బాలికల పాఠశాల, జడ్పీహెచ్ఎస్ కొండాపూర్ పాఠశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్టు మండల విద్యాధికారి (ఎంఈఓ) పూర్ణచందర్ రావు తెలిపారు. రాజంపేట కేంద్రంలో 262 మంది విద్యార్థులు పరీక్ష రాశారని, కొండాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 164 మంది హాజరయ్యారని ఆయన వెల్లడించారు. అయితే, వీరిలో ఒకరు గైర్హాజరయ్యారని ఎంఈఓ పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణ పకడ్బందిగా సాగిందని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించామని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరుగుతున్నాయని పాఠశాలాధికారులు తెలిపారు. విద్యార్థులు పరీక్షలు విజయవంతంగా రాయాలని విద్యాశాఖ అధికారులు ఆకాంక్షించారు.





# ప్రధాన రహదారి పక్కన ప్రవహిస్తున్న మురుగు నీరు

**ఎల్లారెడ్డి మార్చ్ 21 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు విస్తరణలో భాగంగా చేపట్టిన పనులలో డ్రైనేజీలు ధ్వంసమయ్యాయి. దీంతో మురికి నీరు రోడ్డుపైనే దుర్గంద భరితమైన నీరు ప్రవహిస్తుంది. పట్టణంలోని ఫైర్ స్టేషన్ ఎదురుగా దేవి హాస్పిటల్ ముందు డ్రైనేజీ పైప్లైన్లు ధ్వంసం కావడంతో దాని నుండి వచ్చే వాసన కు అటు వైపు వెళ్లాలంటేనే ముక్కు మూసుకొని ఊపిరి బిగపట్టి వెళ్ళవలిసి వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీ పైపులు పగిలినప్పటికీ వాటికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయక పోవడంతో రోడ్డు పైననే మురికి నీరు ప్రవహిస్తుంది. రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారులు కూడా మురికి నీరు నుండి వచ్చే దుర్వాసనకు కస్టమర్లు రాక వ్యాపారపరంగా చాలా నష్టాలు అనుభవిస్తూనామని వాపోతున్నారు. అంతేగాక రోడ్డుపై నుండి వెళ్లే వాహనదారులు, పాద చారులు డ్రైనేజి నుండి వచ్చే దుర్గంధవాసనకు భరించలేక అటువైపుగా వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఇప్పటికైనా స్థానిక మున్సిపల్ అధికారులు డ్రైనేజి నీరు వెళ్ళడానికి తాత్కాలిక ఏర్పాట్లు చేసి ఇటు వ్యాపారులకు అటు ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.





# ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మియాపురం శశికాంత్





**బీర్కుర్( ప్రజా జ్యోతి) మార్చ్ 21** బీర్కూర్ మండల కేంద్రంలోని మజీద్ ఆవరణలో ముస్లిం సోదరుల కోసం బీర్కూర్ మండల నాయకులు మియాపురం శశి కాంత్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు.శశి కాంత్ మాట్లాడుతూ.ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర, సోదరులకు శుభాకాంక్షలు తెలియచేసి బీర్కూర్ మండల కేంద్రం లో కులమతాలకు అతీతంగా హిందూ ముస్లింలు అన్నదమ్ముల కలిసి మెలిసి ఉండడం జరుగుతుంది అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సందీప్ పాటిల్,అర్రిఫ్, లడేగం గంగాధర్,మన్మన్, ఆవారి ప్రవీణ్,పథ్వి, అశోక్,అజార్, మేఘనాత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.



# పదవ వార్షిక పరీక్ష మొదటి రోజు ప్రశాంతం

**ప్రజా జ్యోతి జుక్కల్ మార్చి ఆర్సీ 21** పెద్దపడవల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు మొదటిరోజు ప్రశాంతంగా ముగిశాయి. పరీక్ష కేంద్రానికి విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్ష కేంద్రానికి విద్యార్థులు చేరుకున్నారు. ఇన్విజ్లేటర్లు విద్యార్థులకు క్షుణ్ణంగా పరిశీలించి, ఏటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించలేదు. విద్యార్థులకు తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. తొలి పరీక్ష కావడంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు వారి వెంట వచ్చారు.

# మానవ అక్రమ రవాణాపై మహిళలకు అవగాహన సదస్సు





**నాగిరెడ్డిపేట్,మార్చి 21(ప్రజాజ్యోతి)** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో మానవ అక్రమ రవాణా నిరోధకత పై మండల సమాఖ్య ఆధ్వర్యంలో గ్రామ సంఘం అధ్యక్షులకు,వివోఏలకు శిక్షణను శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలు పోక్సో చట్టాల పై అవగాహన, సైబర్ ఆధారిత అక్రమ రవాణా లైంగిక అక్రమ రవాణా చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సదస్సు కి అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మురలీకృష్ణ పాల్గొని... శిక్షణ తర్వాత గ్రామాలలోని చిన్న సంఘాల సమావేశం లలో సభ్యులకు అవగాహన కల్పించాలని గ్రామ సంఘ అధ్యక్షురాలను కోరారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఓటీపీలను ఇతరులకు పంపవద్దని,పోలీసు అధికారులు మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోఏపీఎం జగదీష్ ,సిసిలు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శాంత , అకౌంటెంట్ రాజు పాల్గొన్నారు.



# పరీక్షా కేంద్రాలను పరిశీలించిన: డీఎస్పీ

**ఎల్లారెడ్డిమార్చి -21(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం స్థానిక ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు పరిశీలించారు. పరీక్షల నిర్వహణను సమీక్షిస్తూ, అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా పరీక్షా హాలులో భద్రతా ఏర్పాట్లు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ప్రశాంత వాతావరణాన్ని స్వయంగా పరిశీలించారు. పరీక్షలు నిష్పక్షపాతంగా సాగేందుకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు డీఎస్పీతో పాటు ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీంద్ర నాయక్,ఎస్సై మహేష్, పోలీసు సిబ్బంది కూడా పర్యటించి పరీక్షా కేంద్రాల పరిస్థితులను సమీక్షించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు పూర్తి భద్రత కల్పించామని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని, పరీక్షా హాలులో విద్యార్థులకు ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలుతీసుకున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు ఆయా పరీక్ష కేంద్రాల డీఓలు, సీఎస్ లు ఉన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 21.** ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరుగుతున్నదని, సలహాలు, సూచనలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా, ఎన్రోల్మెంట్, మార్పులు చేర్పులు, తొలగింపుల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత జనవరి 1, 2024 నుండి ఇప్పటి వరకు జిల్లాలోని జుక్కల్, ఎల్లారెడ్డి, కామారెడ్డి మూడు శాసన సభ నియోజక వర్గాలలో ఫారం 6, 6%ఖ%,7,8 లు కలిపి 58,501 ఫారాలు అందగా వాటిని పరిశీలించి పలు కారణాల వలన 6310 ఫారాలు తిరస్కరించడం జరిగిందని, 51,969 ఫారాలు ఆమో దించడం, మిగతా 222 ఫారాలు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ఇందులో జుక్కల్ నియోజక వర్గంలోని 255 పోలింగ్ కేంద్రాల్లో 15611, ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని 274 పోలింగ్ కేంద్రాల్లో 16,510, కామారెడ్డి నియోజక వర్గంలోని 266 పోలింగ్ కేంద్రాల్లో 26,304 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఆయా ఈఆర్ఓ లు వారి పరిధిలో పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించారని తెలిపారు. ఓటరు జాబితా లపై సలహాలు, సూచనలు అందించవచ్చని తెలిపారు. పార్టీల ప్రతినిధులు వారి పార్టీ తరపున బూత్ స్థాయి ఏజంట్ల ను నియమించాలని కోరారు. ఆయా బూత్ లలో జరిగే విషయాలు బూత్ స్థాయి ఏజెంట్లకు తెలియపరచడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ కే.వీణ, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సరళ, నాయబ్ తహసీల్దార్ అనీల్, ఎన్నికల విభాగం సిబ్బంది,రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో 24న కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 21. కామారెడ్డి జిల్లా కేంద్రంలో 24న మధ్యాన్నం 3 మూడు గంటలకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుభం కన్వెన్షన్ హల్ లో కలదు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ , జహరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేశ్ కుమార్ షెట్కార్, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి, ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్మోహన్ రావ్, జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మీకాంత్ రావ్, తెలంగాణ అగ్రో చైర్మన్ కాసుల బాల్ రాజు, మాజీ శాసన సభ్యులు సయ్యద్ యూసూఫ్ అలీ, పీసీసీ అబ్జార్వర్ కత్తి వెంకస్వామి (కామారెడ్డి) నరేష్ జాదవ్ ( ఎల్లారెడ్డి %ు% జుక్కల్ ) కొట్నక తిరుపతి( బాన్స్ వాడ) జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్. యూత్ కాంగ్రెస్, యన్ యస్ యూ ఐ, బి సి సెల్, మైనార్టీ సెల్, స్ సి సెల్ ,స్ టి సెల్, సేవాదళ్ అనుబంధ సంస్థలు. మండల కాంగ్రెస్, పట్టణ కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు నాయకులు హాజరు కావాలని మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీ, సింగిల్ విండో చైర్మన్ లు మాజీ ఎంపిటిసి లు మాజీ సర్పంచ్ లు మాజీ మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ లు పాల్గొనాలి. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ కోరారు. పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండ్ల రాజు.జిల్లా గ్రంథలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రజగౌడ్, ఓబిసి సెల్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, కరంగుల అశోక్ రెడ్డి మాజీ జెడ్పీటీసీ నిమ్మ మోహన్ రెడ్డి, పంపరి లక్ష్మణ్, వైద్య కిషన్ రావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు కన్నయ్య , కాళ్ళ గణేష్ , తేజపు ప్రసాద్, సలీం, పొదర్ల రాజు, దోమకొండ శ్రీనివాస్, సబ్బాని శంకర్, కిరణ్ , నర్సాగౌడ్ , మహిళా కాంగ్రెస్ సుమా, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి చుక్కాపూర్ ఆలయ కమిటీ నియామకం

మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 21. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చుక్కాపూర్ లోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీని శుక్రవారం నియమించారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ చేతుల మీదుగా నియామకపుత్రాన్ని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా శనిగరం కమలాకర్ రెడ్డి, కమిటీ సభ్యులుగా బండారి యాదగిరి రెడ్డి, గట్టగోని రామ గౌడ్, కొత్త కాపు రాజారెడ్డి, పాత లక్ష్మీరాజ్యం, ఎర్రబోయిన దేవయ్య, కందాడి బాల్ రెడ్డి, కర్రోల్లశంకర్ గౌడ్, ఐలేని వెంకట రాజేశ్వర్ రావు, నల్ల అంజయ్య, చింత రాకేష్ కుమార్, చింతల నర్సింలు తదితరులు నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకతో షబ్బీర్ అలీ ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.



## దోమకొండ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 21. కామారెడ్డి జిల్లా దోమకొండ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన రికార్డులను పరిశీలించారు. అనంతరం దోమకొండ మండలంలోని గ్రామాలు జనాభా, క్రైమ్ రేట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో ఎంతమంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. నూతనంగా వీధుల్లోకి చేరిన పోలీసు సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లు ఏ విధంగా విధులు నిర్వహించాలి. వారికి సూచించారు. ఆయన వెంట సిఐ సంపత్ కుమార్, ఎస్ఐ డి స్రవంతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విధుల్లో చేరిన కొత్త అధ్యాపకులు

ఎల్లారెడ్డి, మార్చి 21( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నలుగురు నూతన అధ్యాపకులు అడుగు పెట్టారు. ముఖ్యమంతి రేవంత్‌రెడ్డి ఈనెల 12న రవీంద్ర భారతిలో నూతన అధ్యాపకులకు నియామక పత్రాలు అందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హిస్టరీ అధ్యాపకులు శశి కుమార్, ఎకనామిక్స్ అధ్యాపకురాలు హారిక, కామర్స్ అధ్యాపకులు బానోత్ సుమన్, వృక్షశాస్త్ర అద్దెపకులు రాకేష్ వారంతా జాయినింగ్ అయ్యారు. కొత్త అధ్యాపకులు విధుల్లో చేరడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బోధన మరింత మెరుగుపడనుంది. ఏళ్లుగా జూనియర్ కళాశాలల్లో పదోన్నతులతో సరిపెడుతూ వచ్చారు. గత ప్రభుత్వం కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేయడంతో ఖాళీలు తక్కువగా ఏర్పడ్డాయి. ఈ ఖాళీలతో 2022 డిసెంబరులో నోటిఫికేషన్ వేయగా 2023 సెప్టెంబర్‌లో రాత పరీక్షలు నిర్వహించారు. కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం 2024 జూన్‌లో ఫలితాలు విడుదల చేసింది. ధ్రువపత్రాల పరిశీలన అనం తరం నియామక పత్రాలు ఇవ్వడంతో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యమై తాజాగా నియామక పత్రాలు అందించింది. విధులు చేరిన నూతన అధ్యాపకులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిజాం, అధ్యాపకులు వారికి స్వాగతం పలికి శాలులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదెప్పుడు సతీష్ కుమార్, విశాల, రమేష్, రాములు, నాగయ్య, అహ్మద్ హుస్సేన్స్, బురదయ్య, శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

# యువతికి అన్యాయం.. న్యాయం కోసం భర్త ఇంటి ముందు నిరసన





రాజంపేట (లింగంపేట్) మార్చి 21 (ప్రజా జ్యోతి) లింగంపేట్ మండలంలోని కొమాట్‌పల్లి గ్రామానికి చెందిన నెల్లూరి భాగ్య (మాదిగ) మరియు అదే గ్రామానికి చెందిన చిటురి రాకేష్ (బీసీ-డి, ముదిరాజు) నాలుగేళ్లుగా ప్రేమించుకుని 2023 డిసెంబర్ 8న యాదగిరిగుట్టలో ప్రేమ వివాహం చేసుకున్నారు. అయితే, ఈ వివాహానికి కుటుంబ సభ్యులు వ్యతిరేకంగా ఉండగా, జనవరి 18న లింగంపేట్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తమ పెళ్లి గురించి అధికారికంగా తెలియజేశారు. పోలీస్ స్టేషన్‌లో రాకేష్ లేఖ రాసి, భార్య బాధ్యత తనదే అని చెప్పాడు. అప్పుడు భాగ్య ఆరు నెలల గర్భిణిగా ఉన్నట్లు తెలుస్తోంది. భాగ్య ఆరోపణల ప్రకారం, ఫిబ్రవరి 21న ఆమెకు తీవ్ర కడుపు నొప్పి రావడంతో ఫిబ్రవరి 25న హైదరాబాద్లోని నిల్లాపూరి ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు ఆమె ఎనిమిది నెలల గర్భంలోని పాప మృతిచెందిందని తెలిపారు. ఈ విషాదానికి తన భర్త రాకేష్ కారణమని, అతను మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేసినట్లు ఆరోపించారు. తన కులం తక్కువదని, తాను ముదిరాజు కులానికి చెందినవాడని చెప్పి అవమానించాడని ఆమె తెలిపింది. అతని వ్యవహారంపై విసిగిపోయిన భాగ్య, భర్త ఇంటి ముందు నిరసనకు దిగింది. తనకు న్యాయం జరిగే వరకు అక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. ఈ ఘటనపై సంబంధిత అధికారుల తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరుతోంది. లింగంపేట్ పోలీసులు ఘటనపై విచారణ చేపట్టారు.